



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 28 సెప్టెంబర్ 2025


# ఉగ్రరూపం దాల్చిన కాగ్నానది

▸▸ భారీ వర్షం.. తెగిపోయిన కొకట్ వంతెన ▸▸ తాండూర్ పట్టణానికి రాస్నం పగిడియల్, ముద్దయిపేట్ గ్రామాలకు రాకపోకలు బంద్ ▸▸ జుంటుపల్లి శివసాగర్ ప్రాజెక్టు ఉప్పొంగుతుంది ▸▸ కోకట్ కాగ్నానదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**యాలాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జుంటుపల్లి ప్రాజెక్ట్ ఉప్పొంగిపోతోంది.ఆయకట్టు కింద ఉన్న వరి పంట పోలాల్లోకి వరద చేరడంతో పంటలు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వనాథ్ పూర్ బ్రిడ్జిపై నుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. కోకట్, కాగ్నానది ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది. మండలంలో పలు గ్రామలలో ఉన్న వాగులు,వంకలు ఉప్పొంగుతున్నాయి. భారీ వర్షానికి తాండూరు కాగ్నానది ఉగ్రరూపం దాల్చింది.మండలంలో పత్తి, కంది, పెసరు, వరి పంటలన్నీ నీటిలో మునిగాయి. రైతులు పంటలు నష్టపోయారు. శనివా రం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా కొకట్ వంతెన తెగిపోయింది. మిగతా 3లో



ఉగ్రరూపం దాల్చిన కాగ్నానది...

భారీ వర్షాల పట్ల అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

● అవసరమైన చర్యలు చేపట్టాలి ● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్న స్పీకర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):** వికారాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండడంతో పాటుగా అవసరమైన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికా రులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాల నేపధ్యంలో మిగతా 3లో



## ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ వలలో... ఎల్లంపేట్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి

■ కొంపల్లి రాయచందని మాల్ వద్ద లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,27): 3 లో

ఎట్టకేళకు.. మాడ్గుల మండలానికి

# కెఎల్ఐ నీరొచ్చింది..!

● అవురుపల్లి, దొడ్లపహాడ్ మీదుగా కెఎల్ఐడి-82 ఉప కాలువలో జలకళతో స్థానికుల్లో ఆనందం



అవురుపల్లి వద్ద కెఎల్ఐ కాలువలో పారుతున్న సాగునీరు

**మాడ్గుల,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్27):** కల్వకుర్తి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలానికి సాగునీరు అందించే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి-82 ఉప కాలువ నిర్మాణం పనులు యేండ్ల కాలంగా నత్తనడకన సాగుతుండగా శనివారం అకస్మాత్తుగా కెఎల్ఐ ఉప కాలువలో సాగునీరు రావడంతో స్థానికుల్లో ఆనం దంతో పాటు ఆశ్యర్యం వ్యక్తమవుతోంది. మండలంలోని అవురుపల్లి, దొడ్లపహాడ్ మీదుగా నాగిల్ల వరకు తదనం తరం నీటి పారుదలను బట్టి అప్పారెడ్డిపల్లి, పెద్ద మాడ్గుల, బ్రాహ్మణపల్లి, మాడ్గుల శివారు వరకు ఇప్పటికే కాలువ నిర్మాణం పూర్తయినప్పటికి నీటి సరఫరా లేకపోవడంతో కాలువల్లో కంపచెట్లు పెరిగి కళావిహీనంగా మారింది, ఈ నేపథ్యంలో కెఎల్ఐ కాలువ నిర్మాణంలో భాగంగా కాలువపై వివిధ చోట్ల నిర్మించాల్సిన కల్వర్టులు, వంతెనల నిర్మాణం అపరిష్కతంగా ఉండడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఆయా పనులు యుద్ధ ప్రాతిపధికన పూర్తిచేసేలా అధికారులు కృషిచేస్తున్నా రు, కాగా శనివారం మిగతా 2లో

## చేనేత సహకార రంగానికి ఎనలేని కృషి వ్యక్తి కొండా లక్ష్మణ్

● కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి
● విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపి, మాజీ ఎమ్మెల్యేలు

**మహేశ్వరం, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 27):** చేనేత సహకార రంగానికి ఎనలేని కృషి వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అని మాజీ మాంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యో మిగతా 2లో





# వృద్ధులకు భరోసాగా బాలాపూర్ పోలీసులు.. మానవీయతకు నిలువెత్తు నిదర్శనం

- "భద్రతతో పాటు సంక్షేమం కూడ మా బాధ్యతే..ఇన్స్పెక్టర్ ఎం.సుధాకర్" - "ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల వద్దకు స్వయంగా చేరి ఆహార కిట్లు అందజేసిన పోలీసులు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):రచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల సంరక్షణ, రక్షణ, అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ ప్రయత్నం భాగంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుధాకర్, డిఎస్ఐ కోటేశ్వర్ రావు, ఎస్ఐ కె.సుధాకర్, ఎస్ఐ ప్రసాద్ తదితరులు ఎర్రకుంట, షాహీన్ నగర్, అల్ జబ్రీ కాలనీ, బాలాపూర్ మల్లాపూర్ ప్రాంతాలను సందర్శించారు. అక్కడ ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులను స్వయంగా కలుసుకుని వారి ఆరోగ్య స్థితి, అవసరాలు తెలుసుకున్నారు.

వృద్ధుల రోజువారీ అవసరాలను తీర్చేందుకు ఆహారం, పానీయాల కిట్లను అందజేసి, వారిలో నమ్మకం, ధైర్యం కలిగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ..ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది సైతం చురుకుగా పాల్గొన్నారు.

రచకొండ పోలీసుల ఈ కొత్త అడుగు చట్టరక్షకుల మానవీయ వైపును ప్రతిబింబిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

## స్వస్త్ నారి స్వశక్తి పరిహార్ అభినయ్ కార్యక్రమం - "బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో: డాక్టర్ బాలమణి"

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వస్త్ నారి స్వశక్తి పరిహార్ అభినయ్ కార్యక్రమాన్ని బాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బాలమణి ఆధ్వర్యంలో శక్తివంతమైన మహిళ ఆరోగ్యవంతమైన కుటుంబం మని (స్వస్త్ నారి స్వశక్తి పరిహార్ అభినయ్)ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విచ్చేసిన ప్రజలకు జనరల్ఫిజిషన్, గైనకాలజిస్ట్, ధర్మటాలజిస్ట్, ఇఎన్టి, ఐ స్పెషలిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ మొదలగు డాక్టర్లు పాల్గొని ప్రత్యేక మహిళలకు దాదాపు 300 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లలను పరీక్షించి మందులను ఇచ్చారు. మహిళలకు, గర్భిణీలకు ప్రత్యేకమైన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 3 వరకు గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యులు అందుబాటులో ఉంటారని బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి డాక్టర్





బాలమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో తల్లిదండ్రుల సమావేశం

-"విద్యార్థుల విద్యా ప్రగతి, భవిష్యత్ అవకాశాలపై చర్చించిన ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు"
-"తల్లిదండ్రుల భాగస్వామ్యమే విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పునాది - ప్రిన్సిపాల్ డి.రమ్యలక్ష్మి"





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో తల్లిదండ్రుల సమావేశం (పీ టీ ఎం) శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల హాజరు, అభ్యాసం, ప్రవర్తనతో పాటు విద్యా ఫలితాలపై తల్లిదండ్రులకు సమగ్ర సమాచారం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి. రమ్యలక్ష్మి మాట్లా డుతూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక సమన్వయంతో ముందుకు వెళితేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలమవుతుందిని పేర్కొన్నారు.సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలు, మెరుగుపరచాల్సిన అంశాలను వివరించగా, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. చివరగా, విద్యార్థుల శ్రేయస్సు కోసం పాఠశాల%-%తల్లిదండ్రుల అనుబంధం మరింత బలపడాలని కోరారు.

## చేనేత సహకార రంగానికి ఎనలేని కృషి వ్యక్తి కొండా లక్ష్మణ్

***మొదటిపేజీ తరువాయి...*** ద్యమంలోను పాల్గొన్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ సాధనకోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్‌భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, అంగోత్ రాజు నాయక్, యాదగిరి, కర్నాటి మనోహర్, పోచారం సుధాకర్ రెడ్డి, పద్మశాలి తెలంగాణ మాజీ అధ్యక్షులు యాదగిరి, పురుషోత్తం, సత్యనారాయణ, మండల కమిటి అధ్యక్షులు బి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ పులిపాటి లక్ష్మణ్,పి పెంటయ్య, ఎం ప్రవీణ్,పి రాజేష్, వెంకటేశ్వర్ రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్, మునగపాటి నవీన్, స్వర్ణగంటి ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్,మంత్రి రాజేష్, లచ్యా నాయక్, ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, కాకి కుమార్, దుడ్డు కృష్ణ యాదవ్, చెంద్రమౌళి, రవీనా, జొరల రమేష్, సంజయ్, కటికల మహేందర్, ఒగ్గు లింగం, వీరిబాబు,సిద్ధు, శ్రీశైలం, రాజు, మహేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు.. మాడ్గుల మండలానికి
# కెఎల్ఐ నీరొచ్చింది..!

***మొదటిపేజీ తరువాయి...*** మధ్యాహ్నం అవురుపల్లి మీదుగా దొడ్లపహాడ్ వరకు కెఎల్ఐ కాలువల్లో సాగునీరు పారుదల కావడంతో స్థానికులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సహాయ ఇంజనీర్ విశ్వనాథ్‌ను మేజర్‌న్యూస్ వివరణ కోరగా కెఎల్ఐ సాగునీటి పారుదలకు సంబంధించి మూడు నెలల క్రితం పంపులు ఆన్ చేయడం జరిగిందని, కాలువలు తవ్వి 7 యేండ్లు గడుస్తుండడంతో 70 శాతం పనులు మాత్రమే పూర్తయినాయి. కాలువల్లో మట్టి కూరుకుపోడం, కంపచెట్లు , రైతులు పొలాల నుండి వేసిన చెట్లు, చెత్తను తదితరాలను జెసిబి యంత్రాల ద్వారా తొలగిస్తూ నీటి పారుదలగావిస్తున్నట్లు తెలిపారు.కెఎల్ఐ ఉప కాలువ నిర్మాణానికి వెల్దండ మండలంలో పలువురు రైతులకు పరిహారం విషయంతో పాటు స్థానికంగా వున్న ఇబ్బందులను అధిగమించి గత నాలుగు రోజుల కిందట పోతెపల్లి వద్ద ఈ నీటిని విడుదల చేయడంతో మాడ్గుల మండలంలోని దొడ్లపహాడ్ వరకు నీటి పారుదల జరుగుతుందని, ఈ నీటిని ప్రస్తుతానికి వాగులోకి వదులుతున్నట్లు వివరించారు.

## బడంగ్ పేట్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రుల ఉత్సాహాలు మాజీ మేయర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పోచమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారి ప్రభాకర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, రవి, అర్జున్ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కూడా హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఉత్సవాల వాతావరణంలో భక్తుల సందడి, ప్రత్యేక అలంకరణలతో ఆలయం మరింత ఆకర్షణీయంగా మారిందిని కొనియాడారు.

## పెద్ద ఎలికి చర్లలో అంగరంవైభవంగా దుర్గామాత పూజలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:27): మండల పరిధిలోని పెద్ద ఎలికిచేర్లా లో అంగరంగా వైభవంగా దుర్గా మాత దేవి శ రాన్నవరత్రి ఉత్సవాలు ఘనంగా జరుగతున్నాయి అని మాజీ సర్పంచ్ కే భూపాల్ చారి తెలిపారు. ప్రతిరోజూ భక్తులు అమ్మవారిని విశేష ఆదరణ తో పూజలు నిర్వహించారు అని ఆయన అన్నారు. అమ్మవారి ప్రాంగణంలో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. మహిళలు బతుకమ్మ పాట లు, దాండియా ఆటలతో గ్రామమంతా భక్తి పాటల తో పారవశ్యం నెలకొందని మాజీ సర్పంచ్, బి జే పి పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన మాజీ ఎం పి టీ సీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్‌లి



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): యాచారం మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది కి,మాజీ ఎం పి టీ సీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ దసరా పండుగ సందర్భంగా శనివారం నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా మంథన్ గౌరెల్లి మాజీ ఎం పి టీ సీ మాట్లాడుతూ...ప్రతి ఏటా దసరా పండుగ కు సిబ్బందికి దుస్తుల పంపిణీ ఆనవాయితీ అని, విధిగా ఈ సంవత్సరం కూడా దుస్తుల పంపిణీ చేశామని తెలిపారు. పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, వారికి చిరు కానుకగా దుస్తులు అందిచడం తమ కర్తవ్యం అని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామ అభివృద్ధి చెందాలని కోరారు. దసరా పండుగ పేద ప్రజలల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి యాదయ్య,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ నాయక్, ఆర్ సీతారాం, ఎస్ లింగా,ఎస్ రమేష్ నాయక్, ఆర్ శ్రీను, జంగయ్య, పి యాదయ్య, కే నర్సింగ్, బి.కిట్టు,ఆర్.శ్రీకాంత్, ఆర్.మహేందర్,రాహుల్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దామాషా విధానం అనుసరించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : నీలం శ్రీకాంత్



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): అనుపాత ప్రాతి నిధ్యం (దమాషా) పద్ధతి అవలంభించి ప్రధాన పార్టీలు ముదిరాజులకు స్థానిక పోరులో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ఖరారు ప్రకటనలో భాగంగా,యాచారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ విలేకర్లతో మాట్లాడుతూ... రిజర్వేషన్ లో భాగంగా ముదిరాజులకు పెద్ద పీట వేయాలని, ప్రధాన పార్టీలు దామాషా విధానం అనుసరించి తమకు స్థానిక పోరులో సీట్లు కేటాయించాలని కోరారు. రాజ్యాధికారం దృష్ట్యా ముదిరాజులకు ఎప్పుడూ అన్యాయమే జరుగుతుందని, రాజకీయంగా ముదిరాజులు వెనుకబడి ఉన్నారని, కనీసం స్థానిక పోరులో నైనా తమకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

# ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ వలలో...

# ఎల్లంపేట్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి

- **కొంపల్లి రాయచందని మాల్ వద్ద లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

మేడ్చల్,మేజర్ న్యూస్(సెప్టెంబర్,27):
మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి లంచం తీసుకుంటూ శనివారం ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ – ఎల్లంపేట్ మున్సిపాలిటీలో గంగస్తాన్ హెచ్ఎండిఏ లేఅవుట్ నిర్వాహకులను రాధాకృష్ణ రెడ్డి బెదిరించారని తెలిపారు. వారి లేఅవుట్ గోడ, గేట్లు కూల్చేస్తానని ఒత్తిడి చేసి, కూల్చొద్దంటే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని వివరించారు. అందులో వారం క్రితం రూ.1.5 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. మిగతా రూ.3.5 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో నిర్వాహకులు ఏసీబీని ఆశ్రయించారు.

ఏసీబీ ఏర్పాటు చేసిన వలలో, శనివారం ఉదయం కొంపల్లిలోని రాయచందని మాల్ వద్ద రాధాకృష్ణ డబ్బులు స్వీకరించాడు. ఎడమ చేత్తో డబ్బులు ఉన్న బ్యాగ్‌ను తాకి తన కారులో డాష్‌బోర్డ్‌లో పెట్టుకున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రసాయన పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. డబ్బులు స్వీకరించడానికి వాడిన కారును కూడా సీజ్ చేసి, రాధాకృష్ణను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



ఇప్పటివరకు ఎల్లంపేట్ మున్సిపాలిటీ నుండి ఇదే మొదటి ఫిర్యాదని డీఎస్పీ గంగసాని శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేరని, కమిషనర్ రావాలని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

**ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ప్రజలకు సూచన:**
ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ స్పష్టం చేశారు.

# ఉగ్రరూపం దాల్చిన కాగ్నా నది

మొదటిపేజీ తరువాయి...



తాండూర్ పట్టణానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వంతెనకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశించారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, అధికారులు తదితర నాయకులు ఉన్నారు.



# మర్పల్లి మండలంలో వర్షభీభత్సం

# పలు రోడ్లు, వంద హెకరాల పంట నష్టం

- **పరిశీలించిన తహశిల్దార్ పురుశోత్తం, యస్.ఐ రహూఫ్.**



విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ నేల,

మర్పల్లి మేజర్‌న్యూస్ మర్పల్లి (సెప్టెంబర్27)
మర్పల్లి మండలంలో శుక్రవారము రాత్రీ కురిసిన భారీ వర్షా నికి మండలంలోని పలు రోడ్లు,వందల హెకరాల పంటలునీటి పాలై రైతులు లభో దిబో మంటూ రోధిస్తూన్నారు. మర్పల్లి మండలంఓని మర్పల్లి, రావులపల్లి, దామస్తాపూర్, భూచన్‌పల్లి, తిమ్మాపూర్, కల్కోడా గ్రామాలలో శుక్రవారము రాత్రీ సూమారు మూడుగంటల పాటు తీవ్రంగా వర్షం కురువడంతో బీటి,రోడ్లు,వందల హెకరాల పంటులు నష్టపోయా యనీ ఆయాగ్రామా లరైతులు ప్రజలు లభోదిభో మంటూన్నారు.

రావులపల్లిలో ప్రాజెక్టుకు ఇరువైపుల ఉన్న పంట పొలాలు పత్తి,పసుపు,క్యాబేజ్ మొదలగు పంటుల నీట మునుగడంతో పాటు రొడ్డు పూర్తిగా శిథిలం కాగా విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్థంభాలు నేలకు పడి విద్యుత్ అంతరాయం అయినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇక కల్కోడ గ్రామంలో వాగు ఉధృతంగా ప్రవయించి పలువురు ఇంగ్ల లోకి నీరు చేరిఆశ్రయం లేక పోవడంతో అధిరారులు తహశిల్దార్, పురుశొత్తం, ఆర్.ఐ మాధవ రెడ్డిలు రాత్రీ నుండి అక్కడే ఉండి ప్రజలకు ప్రభూత్వ పాఠశాల, చర్చీలలో పునరావాసం కలించారు. కొందరి ఇండ్లు కూలగా మరి కొందరి ఇండ్లు ప్రమాదం అంచులో ఉన్నట్లు కొందరుప్రజలు తెలిపారు. మలంలోని మరి కొన్ని గ్రామాలలో కూడ వర్షానికి పంటలు నష్టం వాటిల్లిందనీ వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నస్టాన్ని ప్రభూత్వానికి నివేధికఇవ్వాలనీ పలువురు మండల రైతులు డిమాండ్ చేశారు.



శిథిలమైనా రొడ్డు,



కూలిన ఇల్లు, పునరావసంలో ప్రజలు



నీట మునిగిన పంటలు

## భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి... శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్లో స్పీకర్ ప్రసాద్ కుమార్ ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన సహాయక చర్యలను తీసుకోవాలని, మండలాల వారిగా స్పెషల్ అధికారులను నియమించి క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. శాఖల అధికారులు, ఉద్యోగులు తమ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా చూడాలని సూచించారు.

**– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**– వికారాబాద్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసిన స్పీకర్...**

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు. పొంగే వాగులు, కాలువల వద్దకు వెళ్లకూడదు, కరెంట్ తీగలకు, స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప బయట ప్రయాణాలు చేయవద్దు అని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉండి అవసరమైన సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE ::
RANGA REDDY DISTRICT
AT: RAJENDRANAGAR
O.S.No. 496 of 2025
Between:
Smt. Devarapalli Srujana ...Plaintiff
And
1. Tahsildar, Gandipet mandal, Ranga Reddy,
2. Whom so ever it may concern.
...Defendants
NOTICE
To
Whom so ever it may concern.
...Defendant No.2
Take notice that the above suit filed for Declaration that plaintiff is a legal heir of deceased late Katukuri Venu Gopal Reddy, viz. Smt. Devarapalli Srujana, W/o late Katukuri Venu Gopal Reddy, aged 42 years, Occupation: House wife, R/o Villa No.4, S V Star Homes, Ville Green, Kismathpur village, Bandlaguda Jagir Municipal Corporation, Gandipet mandal, Ranga Reddy district, Telangana State. The case is posted on 06-10-2025 for appearance of parties. Whoever has any objection in the above matter, may appear on the above date before the Hon'ble Court; otherwise, the Suit will be decided in favour of the plaintiffs.
Date: 27-09-2025
Hyderabad.
" By the Order of the Court "
P. Jagadeeshwar Reddy, Advocate,
Flat No. 405, City Centre Apartment,
Beside South India Shopping Mall,
Near Metro Pillar No. 1612,
Margadarshi colony, Kothapet,
Hyderabad 500 035.
Cell No. 9440296373.

# నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చి వినియోగదారుల మన్ననలు పొందాలి

## పెట్రోల్ బంక్ ప్రారంభ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): వర్తక, వాణిజ్యకేంద్రాల నిర్వాహకులంతా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి కోరారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందగలిగిన వ్యాపారాలు ల్లకాలం మనగలుగుతాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల – చింతపల్లి మండలాల సరిహద్దు గ్రామమైన మదునాపూర్ గేట్ సమీపంలో శనివారం వాంకుడోత్ సక్రునాయక్ ఆధ్వర్యంలో బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ కార్ర్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై ఆయా మండలాల నాయకులతో కలిసి పెట్రోల్‌బంక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ నిర్వాహకులను అభినందించి ఉత్తమ సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో పాటు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, పెట్రోల్ బంక్ నిర్వాహకులు వాంకుడోత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి చక్రతీర్థం

## ★ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేఎల్ఆర్







జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి చక్రతీర్థం వైభవంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగి శనివారంతో ముగిసాయి. శనివారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బాలభోగం, ఆవాహనము, మహా పూర్ణాహుతి నిర్వహించారు. 11 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకెళ్లి అభిషేకం నిర్వహించి, చక్రతీర్థం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి చక్రతీర్థ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. పచ్చని పంట పొలాల నడుమ కోలువు దీరిన ప్రాచీన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు చీమలదారి చెన్నయ్య, గొండ్యాల శేఖర్ ముదిరాజ్, ఎలిగపల్లి అనిత, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక, అర్చకులు సుధీర్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం నిర్వహించిన ధ్వజా అవరోహణంతో ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, దాతలు ఎడ్ల వాసుదేవారెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్, స్థానిక నాయకులు లాల్ విజయ్ గౌడ్, గుర్జని గణేష్ గౌడ్, సురేష్ గౌడ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పత్తి పంట నమోదుకు ఈనెల 30 చివరి తేదీ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా పత్తి పంట నమోదుకు ఈనెల 30 చివరి తేదీ అని రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. శనివారం మండల పరిధిలోని మంగళపల్లి, సంకటోనిపల్లీ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారి గాయిత్రి చేపడుతున్న పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు సాగుచేసిన పంటల వివరాలను వారి క్లస్టర్ పరిధిలోని ఏఈఓ లకు పంటల వివరాలను తెలియజేసి పంటలనమోదు చేసుకోవాలని సూచించారు, ముఖ్యంగా పత్తి పంట వివరాల నమోదుకు ఈనెల 30 చివరి తేదీ అని నమోదు చేసుకొని రైతులు తమ పత్తి పంటను నమోదు చేసుకోవాలని కోరారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా అక్టోబర్ 2 వ వారం లో సీసీఐ ద్వారా ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. పత్తి పంట నమోదు ప్రక్రియ వ్యవసాయ శాఖా ఆధ్వర్యంలో చేపట్టిన ఆన్ లైన్ లో నమోదు కాకపోతే కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు అర్హత కోల్పోతామని అన్నారు .మండలంలోని ప్రతి రైతు తమ పత్తి పంటను సెప్టెంబర్ 30వ తేదీలోగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌దె విజయం జనగర్జనను విజయవంతం చేయండి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆమనగల్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు చెప్పారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు బి ఆర్ఎస్ వైపు ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఇప్పటికి ప్రజలు గుర్తిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 22 నెలలోనే ఇచ్చిన హామీలను తుంగంలో తొక్కి ప్రజలను మభ్యపెడుతుందని ఆయన ఆరోపించారు. నేడు అచ్చంపేట నియోజకవర్గం లో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనగర్జన భారీ బహిరంగ సభకు మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్న జనగర్జన బహిరంగ సభకుపార్టీ శ్రేణులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సయ్యద్ ఖలీల్, శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజి జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డి.ఈ.శివసాయితో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బతుకమ్మ సంబురాలు...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో మర్రిచెట్టు వద్ద ఉన్న కమ్యూనిటి హాల్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా సిబ్బంది ఆటా, పాటలతో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డి.ఈ. శివసాయి, సంజయ్, సినియర్ అసిస్టెంట్ః రాధాకుమారి, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో శనివారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్, పద్మశాలి పొదుపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి వెంకటేష్,కే శ్రీకాంత్, ఉస్కేమురి నిరంజన్, ఒగ్గు శ్రీనివాస్,పాలది శ్రీనివాస్, బిక్షపతి, ఖడ్గం శ్రీహరి, గుర్రం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ★శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ సర్ సంగ్ చాలాక్ దామోదర్ సచిన్ సోనీ సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సచిన్ సోనీ మాట్లాడుతూ. భగత్ సింగ్ చదువుతున్న రోజుల్లోనే జూలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని, దేశ స్వతంత్రం కోసం 23 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ హరికృష్ణ నేత, బి వెంకటేష్, ఎస్ వెంకటేష్, బోడ నరేందర్, అనిల్, నవీన్, తుషర్, ఉదయ్, సంజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# పొంగిపొర్లుతున్న వాగులు వంకలు...

● పలుమార్గాల్లో రాకపోకలకు అంతరాయం
● వరదలకు కొట్టుకుపోయిన పంటలు



భారీ వర్షానికి పొంగిపరులుతున్న కోటపల్లి వాగు

కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఇటువంటి భారీ వర్షం 100 సంవత్సరాల కింద పడినట్లు అనుభవజ్ఞులు మాట్లాడుకుంటున్నారు. కురిసిన భారీ వర్షంనికి పలుమార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కోటపల్లి మండల కేంద్రానికి ప్రతినిత్యం వికారాబాద్ కు వెళ్లేందుకు రోడ్డు మార్గం పూర్తిగా స్తంభించుకోవడంతో వ్యాపారస్తులకు, చాలామంది ఉద్యోగస్తులకు అంతరాయం ఏర్పడింది. సమీపంలోని కోట్ పల్లి వాగుపై ఉన్న వంతెన పైనుంచి నీళ్ల ప్రవహిస్తుండడంతో ఆ మార్గంలోని ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కోటపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల లో రైతులకు సంబంధించిన పంట పొలాలలో వరదనీరు ప్రవహించడంతో పంటలన్నీ నీటి పాలు అయ్యి రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. కోటపల్లి గ్రామం నుండి కనీసం దారూర్ మీదుగా వెళ్లాలన్న నాగ సంబంధర్ వాగు వద్ద రెండు రోజులుగా అలుగు భారీ ఎత్తున ప్రవహిస్తోంది దీంతో అటు దారూర్ నుండి ఇటు నాగసముందర్ వరకు రాకపోకలు స్తంభించాయి. కోటపల్లి గ్రామానికి వికారాబాద్ నుండి వచ్చే లోకల్ బస్సుతోపాటు ఇతరత్రా బస్సులన్నీ భారీ వర్షానికి రోడ్లన్నీ గుంతలమయం అయ్యి నేటితో కాలువలుగా మారడంతో బస్సులన్నీ రద్దు చేయబడ్డాయి. దీంతో



వర్షపు తాకిడికి కొట్టుకుపోయిన పంట పొలాలు

ప్రయాణికులకుదీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు.

**ప్రభుత్వ ఆసుపత్రికి తాళం..**
**భారీ వర్షాలకు ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే...**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఒకవైపు రోడ్లన్నీ కొట్టుకుపోగా.. పంట పొలాలన్నీ పూర్తిగా నష్టపోయి నా విషయం విధితమే. రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు వడగాలులు చల్లటి వాతావరణానికి జనాలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాల్సి వస్తుంది. కోటపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఉదయం నుంచి మూసి వేయబడి ఉండడంతో ప్రజలు ఆగ్రహించుకుంటున్నారు. ఇటువంటి సందర్భంలో సేవలు చేయాల్సిన ప్రభుత్వ వైద్య బృందం ప్రభుత్వ ఆసుపత్రికి తాళం వేసి ఉండటం ఏమిటాని ప్రభుత్వ ఆసుపత్రి బృందంపై కోటపల్లి మండల ప్రజలు మండిపడుతున్నారు. కనీసం ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వికారాబాద్ తాండూర్ వెళ్లాలన్న రోడ్ల సౌకర్యం బాగాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా స్పందించి ఇలాంటి వాతావరణం ఉన్నప్పుడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



శనివారం ఉదయం నుండి మూసి ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి

# ఐటిఐ విద్యార్థులకు భవిష్యత్ దిశలో ఎటిసి సెంటర్

**నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెంపు: కలెక్టర్ మను చౌదరి**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్,27):**

నిరుద్యోగ యువతలోని ప్రతిభను వెలికితీసి, భవిష్యత్తుకు దారితీసే లక్ష్యంతో ప్రభుత్వం ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కార్యక్రమాన్ని ప్రారంభించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు.

శామీర్‌పేట్ మండలంలోని ఐటిఐ కళాశాలలో శనివారం కలెక్టర్ మను చౌదరి రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్‌ను ప్రారంభించారు. కలెక్టర్‌తో ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మిషనరీలకు పూజ చేసి, సెంటర్‌లోని గదులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – ప్రభుత్వం ఐటిఐలను పునరుద్ధరించి, ఎటిసి సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు ఆవిష్కరణలపై ఆలోచించాలని సూచించారు.

విద్యార్థులు నేర్చుకునే అంశాలను తోటి వారితో చర్చించడం, విశ్లేషించడం ద్వారా పూర్తి అవగాహన కలుగుతుందని ఆయన చెప్పారు. “మీ భయాన్ని వదిలి, నలుగురిలో ధైర్యంగా మాట్లాడగలగాలి. ఇంటర్వ్యూల్లో కేవలం థియరీ నాలెడ్జ్ కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉండాలి. అదే ఉద్యోగానికి దారి తీస్తుంది” అని హితబోధ చేశారు.

కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మీలోని సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. “మీరు చదివే అంశాలపై ఎక్కువగా విశ్లేషణ చేస్తుంటే కొత్త ఆలోచనలు వస్తాయి. వాటిలో ముఖ్యమైన విషయాలపై చర్చించండి” అని సూచించారు.

**టెక్నాలజీకి ప్రాధాన్యం పెరుగుతోంది: ఆర్టీఏ మెంబర్**

ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ – “విద్యారంగంలో టెక్నాలజీ ప్రాధాన్యత రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్థాయిలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం గొప్ప విషయం. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారిణి యం.రాధిక, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జొన్న పంట దిగుబడి అంచనా

● మండల గణాంకాల అధికారి సందీప్ రెడ్డి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):

చౌడాపూర్ మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాధ్యా నాయక్ పొలంలో జొన్న పంట కోతకు రావడంతో జొన్న పంట కోత ప్రయోగం సర్వేనెంబర్ 104/7లో 5 మీటర్ల పొడవు,5 మీటర్ల వెడల్పులో జొన్న పంటను టేపు కొలత వేసి కొయ్యడం జరిగింది.ఈ సందర్భంగా 5 బై 5లో కోసిన జొన్న పంట 8.856 కేజీల దిగుబడి రావడం జరిగింది. ఈ అంచనా ప్రకారం ఒక ఎకరంలో 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఇన్చార్జి గణాంకాల అధికారి పి. సందీప్ రెడ్డి,కేంద్ర గణాంకాల అధికారి ఆర్.ప్రభాకర్ రావు మరియు చౌడాపూర్ మండల ఏఈఓ విశ్వనాథ్ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సరిపురం గ్రామంలో 17.29 ఎకరాల భూమిస్వాదీనం

**సంగమేశ్వరస్వామి, మార్కేండేయ స్వామి భూమి స్వాదీనం**



ఆలయ భూమిలో హెచ్చరిక భోరుడను వేసిన అధికారులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27) మర్పల్లి మండలంలోని సిరిసురం గ్రామంలోనిశ్రీ సంగమేశ్వరస్వామి,మార్కేండేయా స్వామి భూమిని ఆర్డీఓ,పోలీస్,గ్రామ పెద్దల సమక్షంలో 17.29 ఎకరాల ఆలయా భూమిని స్వాదీనం చేసుకుని దీప,ధూప నైవేద్యాలకుగాను ఆలయానికి అప్ప చెప్పినట్లుజిల్లా దేవాదాయా శాఖా కమీషనర్ ఏ.చంద్రశేఖర్తెలిపారు. దేవాలయాన్ని సందర్శించిన మండల ఇంచార్చ్ శాంతకుమార్,గ్రామ పెద్దల సమక్షంలోఆలయా భూమిని స్వాదీనం చేసుకునిదూప, దీప నైవేద్యాలకు గాను ఆలయా నికి అప్ప చెపినట్లు వారు తెలిఆపారు.

# పోరాటయోధుడు కొండాలక్ష్మణ్ బాపూజీ...

● పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు
● ఘనంగా కొండాలక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలు



**కొండాలక్ష్మణ్ బాపూజికి నివాళులు అర్పిస్తున్న కమిషనర్ త్రిలేశ్వర్ రావు**

మేడిపల్లి, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 27):కొండాలక్ష్మణ్ బాపూజి 110వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి మనంగా నివాళి అర్పించారు నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు. అనంతరం కమిషనర్ త్రిలేశ్వర్ రావు మాట్లాడుతూ. స్వతంత్ర పోరాటం. నిజాం నిరంకుష వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణాకోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితం అయిన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని దశాబ్దాల తెలంగాణా కళ సాకారం అయిన స్వప్నాన్ని బాపూజి చూడలేక పోయారని, ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవకోసం పరితపించారని కమిషనర్ త్రిలేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్,డిప్యూటి ఇంజనీర్ సాయినాద్ గౌడ్.ఈ ఈ.వినీల్ గౌడ్.మేనేజర్ క్రాంతికుమార్.రెవెన్యూ అధికారి కిషోర్.ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక ప్రకటన లేనప్పటికి..మండలంలో స్థానిక రిజర్వేషన్ల ప్రకంపనలు

**▶▶ జడ్పిటిసి స్థానం బిసి జనరల్‌కు, ఎంపిపి స్థానం జనరల్‌కు రిజర్వ్ అయినట్లు ప్రచారం**

**▶▶ ఎంపిటిసి,గ్రామపంచాయతి సర్పంచ్‌ల స్థానాల రిజర్వేషన్ల ప్రచారంతో ఆశావాహుల ఉక్కిరిబిక్కిరి**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): స్థానిక ఎన్నికలకు సంబంధించి మండల స్థాయిలో ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకున్నా శనివారం రాత్రి వరకు ఏ నోటా విన్నా స్థానిక రిజర్వేషన్ల గురించే చర్చ కొనసాగింది. ప్రధానంగా శనివారం జిల్లా కేంద్రంలో, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రక్రియలో మాడ్గుల మండల జడ్పిటిసి స్థానం బిసి జనరల్‌కు రిజర్వ్ అయినట్లు, ఎంపిపి స్థానం జనరల్‌కు రిజర్వ్ అయినట్లు సోషల్‌మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగగా, మండలంలోని 34 గ్రామపంచాయతిలకు, 14 ఎంపిటిసి స్థానాలకు సైతం రిజర్వేషన్లు ఖరారైనట్లు ప్రచారం ఊపందుకుంది. ఈ నేపధ్యంలో మాడ్గుల మండల ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్నను మేజర్‌న్యూస్ వివరణ కోరగా మాకు అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందలేదని బదులిచ్చారు. ఇదిలా వుండగా స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా జీవో తేవడం, అట్టి రిజర్వేషన్లపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో జరుగవనే అభిప్రాయం స్థానికుల్లో మేజర్‌గా వినిపించింది. బీసి రిజర్వేషన్ల జీఓపై హైకోర్టు సైతం స్పష్టత నివ్వక అక్టోబర్ 8కు విచారణను వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో స్థానిక రిజర్వేషన్ల ప్రచారం శనివారం ఆశావాహులను ఉక్కిరిబిక్కిరి చేయగా చాలగ్రామాలలో పలువురు ఆశావాహులను నిరాశ, నిస్పృహలకు గురిచేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అధికారిక ప్రకటన వెలువడితే గాని స్థానిక ఎన్నికల పట్ల ఒక క్లారిటి రాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# భార్యను తీసుకువెళ్ళడానికి వచ్చి...వాగులో కొట్టుకు పోయి భర్త మృతి

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 27): షాద్‌నగర్ నుంచి వచ్చిన భార్యను తీసుకు వెళ్ళేందుకు వచ్చి, భర్త వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ శివారులో జరిగింది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వెంకిర్యాలకు చెందిన దస్తగిరి లింగమయ్య (42)కు భార్య ఇందిరమ్మ, ముగ్గురు కుమార్తెలు శ్వేత, స్నేహ, అక్షయలు ఉన్నారు. లింగమయ్య భార్య ఇందిరమ్మ షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో హౌస్ కీపింగ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పని ముగించుకొని కొందుర్గుకు చేరుకుంది. అక్కడి నుంచి తంగళ్లపల్లి వరకు రాగానే తంగళ్లపల్లి-వెంకిర్యాల మధ్యన ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తంగళ్లపల్లికి వచ్చిన తన భార్య ఇందిరమ్మను తీసుకువచ్చేందుకు లింగమయ్య వెంకిర్యాల నుంచి కాస్లాబాద్, రావిర్యాల, గంగన్నగూడెం మీదుగా విశ్వనాథ్‌పూర్ వరకు బైక్‌పై వచ్చాడు. తంగళ్లపల్లి-విశ్వనాథ్‌పూర్ మధ్యన ఉన్న చిన్న వాగు రోడ్డుపై పారుతుండడంతో బైక్‌ను వాగు ఒడ్డుపై పెట్టి, లింగమయ్య వాగులో నుంచి వెళ్లేందుకు ప్రయత్నించాడు. వరద ఉధృతికి లింగమయ్య వాగులో కొట్టుకుపోయాడు. శనివారం ఉదయం లింగమయ్య శవం చెట్లకు వేళాడుతూ కనిపించింది. లింగమయ్య వాగులో కొట్టుకుపోయి మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. ముగ్గురు కుమార్తెలు హైదారాబాద్‌లోని హస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు. లింగమయ్య మృతితో వెంకిర్యాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య ఇందిరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



లింగమయ్య ది ప్రభుత్వ హత్యే మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన లింగమయ్యది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని కొందుర్గు మండల బిజేపి అధ్యక్షులు సి లక్ష్మీకాంతరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. షాద్‌నగర్‌లో పనిచేసి ఇంటికి వస్తున్న భార్యను తీసుకురావడానికి వస్తున్న లింగమయ్య తంగళ్లపల్లి-విశ్వనాథ్‌పూర్ వాగులో కొట్టుకుపోయి మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయిందని అన్నారు. గత ప్రభుత్వం తంగళ్లపల్లి-వెంకిర్యాల మధ్యన ఉన్న వాగుపై కొత్త వంతెన నిర్మాణం చేస్తామని, ఉన్న పాత వంతెనను కూలగొట్టిందని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో వంతెన నిర్మాణం గురించి పట్టించుకోలేదని, దీని వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని లక్ష్మీకాంతరెడ్డి విమర్శించారు. లింగమయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం ఆదుకోవాలని లక్ష్మీకాంతరెడ్డి, బిజేపి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి శివారెడ్డిలు డిమాండ్ చేశారు.

## పండుగ పూట గిరాకి లేక దిగాలు చెందుతున్న దర్జీలు

**- పాశ్చాత్య దుస్తుల మోజుతో తగ్గిన సాంప్రదాయ దుస్తుల వాడకం**

**-దర్జీ వృత్తినే నమ్ముకున్న తమను ఆదుకోవాలని వేడుకోలు**



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): ఒకప్పుడు దసరా పండగ వచ్చిందంటే చాలు కొత్త బట్టలు కుట్టించుకోవడానికి టైలర్ షాపులన్ని కస్టమర్లతో కిటకిటలాడేవని, నేడు తమ టైలర్ షాపుల్లో అలాంటి పరిస్థితి లేదని, పండగ పూట కూడా గిరాకుల్లేక అల్లాడుతున్నామని, మండల కేంద్రంలోని దర్జీలు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా యాచారం మండల కేంద్రంలోని ఎస్వి టైలర్ షాపు యజమాని, గాండ్ల గూడ గ్రామానికి చెందిన దేవరకొండ శ్రీనివాస్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... రెడీమేడ్ దుస్తులు వచ్చి తమ ఉపాధిని దెబ్బతీస్తున్నాయని, పాశ్చాత్య సంస్కృతి పేరుతో రకరకాల విదేశీ దుస్తులు అమ్మి, తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో బ్రాండ్స్, వింత, వింత రంగులు, విలువలు లేని (చిరిగిన )జీన్స్ ల మోజు లో సంప్రదాయ వస్త్రాల వాడకాన్ని ప్రజలు మరిచిపోవడం బాధాకరం అన్నారు. సాంప్రదాయంగా కుట్టిన దుస్తులు శరీరాన్ని కప్పి ఉంచి, రక్షణ ఇవ్వడమే కాకుండా,మనిషి హుందాతనాన్ని కాపాడుతాయని, నేటి రెడీమేడ్ దుస్తుల్లో ఫ్యాషన్ పేరుతో వింత వింత గా బట్టలు కుట్టడమే కాకుండా, శరీర భాగాలకు రక్షణ లేదు, బట్టల్లో మన్నిక లేదని అన్నారు. రెడీమేడ్ బట్టల షాపులు కోకొల్లలుగా వెలుస్తుంటే, తమ ఉపాధితో పాటు, తమ దగ్గర పని చేస్తున్న సిబ్బంది ఉపాధి కోల్పోతున్నామని, కుటుంబ బాధ్యత భారంగా మారిందని తెలిపారు. తను గత 20 ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నానని, తనలాగే మండల కేంద్రంలోని చాలామంది దర్జీలు జీవనోపాధిని కోల్పోతున్నారని, ప్రజలు, ప్రభుత్వాలు, తమపై దయ తలిచి, ఆదుకోవాలని వేడుకున్నారు. దర్జీ వృత్తిలో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, జీవత బీమా అందిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ ఎస్ రాఘవేందర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, నాయకులు లాల్ సతీష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, నాయకులు విజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కొత్తగా వచ్చిన షాద్ నగర్ రూరల్ సి. ఐ. బి. శ్రీనివాస్ వీధుల్లో చేరారు. శనివారం నాడు ఉదయం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను చౌదరి గూడెం ఎస్. ఐ. విజయ్, బి. వెంకటేశ్ లు కలిశారు. సి ఐ. బి. శ్రీనివాస్ కు పూల మొక్కను అందజేశారు. ఎస్ ఐ. విజయ్ మాట్లాడుతూ మేము సి ఐ నీ మర్యాదపూర్వకంగా కలిశామని ఎస్ ఐ విజయ్ తెలిపారు.



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:27):

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని, ఆపద కాలములో అండగా నిలుస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన నిరుపేద ముస్లిం మైనార్టీ కి చెందిన మహిళకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం పట్టణంలో బాధిత మహిళకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమని ఆపద సమయంలో అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుభాష్, సతీష్, కృష్ణ, జలాల్, జంగయ్య తదితరులు ఉన్నారు.

# అమ్మవారి పూజలో పాల్గొన్న గణాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి సామాజిక సంఘకర్త గనాటే రాజు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం కంటెసెటెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఎయిర్పోర్ట్ సమీపంలో ఉన్న, యార్ ఫార్మ్ హౌస్ లో గల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీలో రాజేమిత్ర మండల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్
- కలెక్టరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారకులు, స్వాతంత్ర్యఉద్యమములో చురుకుగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ తెలిపారు.

శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఆయన అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీ లాల్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటం లోనే కీలక పాత్రా పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు తన యొక్క ఆస్తులు మొత్తం కూడా దానం చేసిన త్యాగశీలి, ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు మరియు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చేందాలని ఆశించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో బిసి సంక్షేమ అధికారి మాధవ రెడ్డి,డిటిడిఓ కమలాకర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ ఉమేష్ కుమార్, డిపిఆర్ఓ చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూలహారాలతో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

- ఉత్సాహం, ఉల్లాసంతో మారుమోగిన మేడ్చల్ కలెక్టరేట్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 27):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం శనివారం బతుకమ్మ సంబరాలతో సందడిగా మారింది. అంబరాన్ని అంటిన వాతావరణంలో రంగురంగుల పూల బతుకమ్మలు, సాంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ఆవరణ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సహకార శాఖ, ప్రజాసంబంధాల శాఖ (డిపిఆర్ఓ & డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరింగ్), పరిశ్రమల శాఖ (జీఎం ఇండస్ట్రీస్), వేతనాలు & లెక్కల శాఖ సమన్వయంతో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాయి.

మహిళా ఉద్యోగులు తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఎత్తిపట్టి సాంప్రదాయ గీతాలు పాడుతూ వేదికను ఉత్సాహంతో నింపారు. సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు బతుకమ్మ సంబరాలకు మరింత శోభ చేకూర్చాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ జేఎల్బీ హరిప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమాగౌరి, సహకార అధికారి వెంకటరెడ్డి, ప్రజాసంబంధాల శాఖ అధికారులు స్వర్ణలత, నాగాంజలితో పాటు సాంస్కృతిక బృందాలు, మహిళా ఉద్యోగమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగను ఆకాశమెత్తు ఉత్సాహంతో విజయవంతం చేశారు.






# ఎడతెరిపి లేని వాన...

- ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి...
- అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):



గత మూడు నాలుగు రోజుల నుండి ఎరతెరిపిలేని వర్షాలు కురవడంతో తాండూరు నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం తాండూరు మండల పరిధిలోని వీరిశెట్టిపల్లి గ్రామాన్ని ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. కాగ్న నది పొంగి పోర్లడంతో వీర్ శెట్టిపల్లి గ్రామాన్ని చుట్టుముట్టిన నీరు దీనితో గ్రామానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటా హుటిన గ్రామానికి చేరుకొని సందర్శించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరిగాయా ఆరా తీశారు. అనంతరం గ్రామస్తులకు ఎలాంటి అపాయం కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు వాగులు, వంకలకు వెళ్ళరాదని, వాగులను దాటడానికి సాహసం చేయరాదని సూచించారు. రైతులు పొలాల పనులు చేసేటప్పుడు వాగుల వంక చూసుకుంటూ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్, అధికారులు ,పాల్గొన్నారు.



## అనంతగిరిలోని అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): అనంతగిరిలోని అనంతపద్మనాభ స్వామిని తెలంగాణ హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువరు న్యాయమాదులు పాల్గొన్నారు.

## మూసి పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలి...

- మూసి పరివాహక ప్రాంతాలను పరిశీలించిన - కమిషనర్



**మూసీ పరివాహక ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ త్రిలేశ్వర్ రావు**

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):** మూసి పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు సూచించారు.కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మూసీనది ఉదృతంగా ప్రవహిస్తుంన్నదున పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మూసీ ప్రభావిత ప్రాంతాలను శనివారం అయన పరిశీలించారు. అనంతరం మూపీ పరివాహక కాలనీల ప్రజలతో కమిషనర్ మాట్లాడూ.. కాలనీల ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సేవలకోసం మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని మూసీ వరదకు ప్రభావితం అయ్యే ఇళ్ల ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాఆశం ఉన్నందున పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం ఉంటే తప్ప బయటికి రావొద్దని కమిషనర్ త్రిలేశ్వర్ రావు నగర ప్రజలకు సూచించారు.

## పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి మాజీ ఎమ్మెల్యే ఆనంద్



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)

6రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

గత రాత్రీ తీవ్ర వర్ష భీభత్సానికి పంటలు పూర్తిగా నష్టపోయి రైతులు నస్టాలకు గురైనారనీ నష్ట పోయిన ప్రతి రైతు పంట నష్టం అంచనా వేసి ఎకరాకు 25 వేల రూఆపాయల నష్ట పరిహారం ఇవ్వాలనీ వికారాబాద్‌మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ డిమాండ్ చేశారు.మర్పల్లి మండలంలో గత రాత్రీ కురిసిన భారి వర్షానికి రొడ్లు ,పంటలు నీట మునిగి తీవరంగా నష్టపోయారనీ ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టంర్ ఆనంద్ రావులపల్లి గ్రామాన్ని సందర్శించి పాడైనా రొడ్డులను,నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు ఎకారానికి 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలనీ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ డిమాండ్ చేశారుఆయన వెంట పలువురు నాయకులు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టిడబ్ల్యుజెఎఫ్ ఉద్యమాలు

- కందుకూరు శుభం గార్డెన్స్‌లో విజయవంతంగా టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా తృతీయ మహాసభలు
- 45మంది కార్యవర్గంతో టిడబ్లుజెఎఫ్ రంగారెడ్డి జిల్లా నూతనకమిటి ఏకగ్రీవ ఎన్నిక
- జిల్లా నూతన అధ్యక్షులుగా శేరిబాయి గణేష్, కార్యదర్శిగా మైల సైదులు, కోశాధికారిగా శ్రీనివాస్‌చారి
- జిల్లా మహాసభలో భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): కందుకూరు మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్‌లో శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు విజయంతమయ్యాయి. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 500 పైచిలుకు పాత్రికేయులు హాజరుకాగా కన్వెన్షన్ కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్యల పర్యవేక్షణలో 45 మందితో జిల్లా నూతన కమిటీ ఎన్నికను నిర్వహించగా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా సూర్య రంగారెడ్డి జిల్లా బ్యూరో శేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శిగా నవతెలంగాణ జిల్లా బ్యూరో మైల సైదులు, కోశాధికారిగా ఆంధ్రజ్యోతి రంగారెడ్డి బ్యూరో శ్రీనివాస్‌చారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహా సభలో భవిష్యత్ కార్యచరణపై పలు తీర్మానాలు చేశామని సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రంగారెడ్డి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు, రాష్ట్ర నాయకత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లాలోని జర్నలిస్టులందరికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. 'ప్రధానంగా ఆరోగ్య సేవలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న అవకాశాలను జర్నలిస్టులకు కూడా ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో ప్రత్యేక కోటా కేటాయించాలని, ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని, జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని, అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని సభలో తీర్మాణించినట్లు నూతన అధ్యక్ష, కార్యదర్శులు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 45 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్‌గా సీనియర్ జర్నలిస్టు మోహన్‌రెడ్డి వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా శేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శిగా మైల సైదులు, జిల్లా కోశాధికారిగా శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, సిర్సవాడ చంద్రశేఖర్, మణికుమార్, వేణుగోపాల్, సుదర్శన్, రాందాస్, రాజు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సురేష్, వెంకటేష్,, రాచాలపల్లి నర్సింహ్మా, రాఘవేందర్‌గౌడ్, మన్సూర్ అలీఖాన్, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఖాజాపాషా, శ్రీనివాస్, ఆనంద్, అంజనేయులు, రఘుపతి, ఆశోక్‌గౌడ్, రమేష్. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా దేవేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ విజయవంతానికి కృషిచేసిన కందుకూరు, మహేశ్వరం మండలాల టిడబ్లుజెఎఫ్ నాయకులను సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేసి అభినందించారు.

## కాగ్న వరదలు చిక్కుకొని 50 గోవులు మృతి....

-బృందాలు వచ్చిన ఫలితం దక్కలేదు -కాగ్న నది సరిహద్దు ప్రాంతాల్లో సందర్శించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు క్యాద్గిరా, గంగ్వార్, నవల్గి, జీవన్గి, ఇందర్ చైడ్, తదితర గ్రామాలకు ఆనుకొని కాగ్న నది సరిహద్దు ప్రవహిస్తోంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు కాలువలు నీటి కుండల మారాయి. గ్రామాల చుట్టుముట్టు నీరు చేరాయి. కర్ణాటక గంగ నది తాండూర్ కాగ్న నది వాగు కలవడంతో సరిహద్దు ప్రాంతాలు గల గ్రామాలు నీటి కుండల మారాయి. ఈ నేపథ్యంలోనే క్యాద్గిర శివారు సరిహద్దులో ఉన్న. ఓ గోశాల పూర్తిగా నీటితో మునిగింది. ఇందులో దాదాపు 150కు పైగా ఆవులు ఉన్నాయి. ఎట్టకేలకు కొన్ని ఆవులు, కోడెలు, తప్పించుకొని పొలాల్లో ఉన్న గట్టులపై చేరాయి. మరికొన్ని కాగ్న నదిలో ఈదుకుంటూ వాగు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు చేరుకున్నాయి. ఇది ఇలా ఉండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, అధికారులతో కలిసి కాగ్న నది సరిహద్దు ప్రాంతాలు సందర్శించారు. అధికారులకు అప్రమత్తం చేసి ఆవులను రక్షించే ప్రయత్నం చేశారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు కాలువలు దాటవద్దని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. మూగజీవులను రక్షించడానికి ప్రజలు ఎప్పటికీ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, స్థానిక తహసిల్దార్ షాహిదా బేగం, రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదలో కొట్టుకపోయిన పాడిపంటలు - రైతు కంట కన్నీరు





బషీరాబాద్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 27): మండలం పరిధిలోని పలు గ్రామాలలో దాదాపు 400 ఎకరాల పంట నష్టం జరిగి ఉండవచ్చని రైతులు అంటున్నారు. వాగు పరిహాక ప్రాంతాలు మొత్తం పత్తి, కంది పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రైతులు గత మూడు నెలలుగా కష్టపడి పెట్టుబడి పెట్టి పంటలు అతివృష్టితో పాడవడంతో రైతుల కళ్ళలో కన్నీళ్లు తప్ప ఇంకా ఏమి మిగలలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీతో వచ్చిన ఆయిల్ఫామ్ తోట 10 ఎకరాలు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రైతులు వేసిన పత్తికి ఎకరాకు 30 నుంచి 40 వేలు ఖర్చు పెట్టి పంటలను పండిస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వ వెంటనే రైతులని ఆదుకోవాలని అంటున్నారు.

## అలుగు పారుతున్న తంగళ్లపల్లి మంగళి చెరువు

– చేపలను పట్టుకున్న గ్రామస్థులు





కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 27): మండల పరిధిలోని తంగళ్లపల్లి మంగళి చెరువు అలుగు పారుతుండడంతో శనివారం గ్రామస్థులు చేపలను పట్టుకున్నారు. చాలా సంవత్సరాల తరువాత మంగళి చెరువు అలుగుపారుతుండడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలోని చెరువుకు వర్షపు నీరు వచ్చేందుకు ఎలాంటి మార్గం లేదని, కేవలం ఎక్కువ వర్షం కురిస్తే తప్పా, తమ చెరువు నిండదని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెరువు శిఖం దాదాపు 100 ఎకరాల వరకు ఉంటుందని, చెరువు నిండడంతో రెండు పంటలకు సాగునీరు అందుతుందని గ్రామస్థులు తెలిపారు. కొందుర్గు మండలంలో శనివారం ఉదయం వరకు 90. 2ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా

## సైబర్ వారియర్స్‌కి టీ-షర్టులు పంపిణీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లా సైబర్ వారియర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, (TGCSB) తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కార్యలయం నుండి అందించిన ప్రత్యేక టీ-షర్టులను జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్లో గల "సైబర్ వారియర్స్ " కి పంపిణీ చేశారు. జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ప్రస్తావిస్తూ ఆన్‌లైన్ మోసాలు ముఖ్యంగా ఆర్థిక మోసాలు (Financial Frauds), సోషల్ మీడియా దుర్వినియోగం (Social Media Misuse), గుర్తు తెలియని లింక్‌లు మరియు ఫిషింగ్ (Phishing) వంటి వాటిపై దృష్టి సారించాలి అని తెలిపారు. సైబర్ వారియర్స్ పాత్ర గురించి మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు మరియు విద్యా సంస్థలకు అవగాహన కల్పించడంలో వారి క్రియాశీల పాత్ర యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు మరియు ఇతర సైబర్ నేరాల నుండి ఎలా సురక్షితంగా ఉండాలో ప్రజలకు వివరించాలని తెలిపారు. సైబర్ వారియర్‌లకు తదుపరి స్థాయి శిక్షణ (Advanced Training) అవసరాలపై అభిప్రాయాలు తీసుకోవడం. డిజిటల్ ఫోరెన్సిక్స్ (Digital Forensics) మరియు నేర పరిశోధనా పద్ధతుల (Investigation Methods) గురించి ఎప్పటికప్పుడు శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# తాండూరులో ఏర్పాటైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి...

- యువతకు ఎంతో మంచి అవకాశం
- కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 27):** తాండూరులో కొత్తగా ఏర్పాటు ఐన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత అందిపుచ్చుకొని అన్నీ రంగాలలో ముందుకు సాగాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన అదునాతన సాంకేతిక కేంద్రం(ఏటీసీ)నూతన భవనాన్ని శనివారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ శ్రేణులు,తదిత రులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఏటీసీ సెంటర్‌తో యువతకు ఎంతో మేలు జరుగుతుంది అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి పట్టుదలతో ఈ సెంటర్స్ ఏర్పాటు అయ్యాయి అని అన్నారు.తాండూరు నియోజకవర్గం యువతకు ప్రపంచస్థాయి నైపుణ్యలను అందించే దిశగా ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ సెంటర్స్ ఒక్కప్పటి ఐటిఐలు కావు అని నైపుణ్యానికి నాణ్యతను అందించె విదంగా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.తాండూరు సెంటర్ లో 172 సీట్లకు గాను పూర్తిగా అన్ని సీట్లు భర్తీ కావడం అభినందనీయం అని అన్నారు ఈ సెంటర్స్ పై యువతకు ఎంత నమ్మకం ఏర్పడిందో తెల్సిపోతుంది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ప్రాంతంలో గత పాలకుల పాలనలో అభివృద్ధి కాగితాలకే పరిమితం అయ్యింది అని ఎమ్మెల్యే ఏద్దేవా చేశారు.తాండూరు ప్రాంతం అభివృద్దే తమ లక్ష్యం అని బుయ్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్,తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి,యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి,కోట్ పల్లీ మార్కెట్ కమిటీ చెర్మన్ అంజయ్య,పలువురు పాల్గొన్నారు.



ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

# అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నా యి. శనివారం ఆరో రోజు మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చి భక్తులను ఆశీర్వదించారు. ఉత్సవాల భాగంగా ప్రతిరోజూ జరుగుతున్న నవచండీ యాగం ఈ రోజు ప్రత్యేకంగా నిర్వహించగా, గాలి మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఘట్‌కేసర్10వ తరగతి బ్యాచ్ (1993-94) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ప్రసాదాన్ని



స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నానావత్ జితేందర్ నాయక్, బోయినీ జంగయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, బోయపల్లి కొండల్ రెడ్డి, రంజిత్ నాయక్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, నల్లవెల్లి శివాజీ ముదిరాజ్, మొగుళ్ళ కృష్ణ గౌడ్, రాధారం బాలరాజ్, సాగర్ సంజిత్ యాదవ్, విశ్లావత్ రవి నాయక్, కాసుల శంకర్ గౌడ్, నాబోతు సిద్దిరాములు గుప్తా, చెన్నమనేని వెంకట రావు, మోహన్ రావు, పానుగంటి నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో శాశ్వత దీప్తి: మేడ్చల్ కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపుజి జయంతి వేడుకలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 27):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కొండా లక్ష్మణ్ బాపుజి జయంతి వేడుకలు శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బీ హరిప్రియ దీపప్రజ్వలన చేసి, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపుజి సమాజ హితం కోసం చేసిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి. ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. సాంబశివరావు, షెడ్యూల్డ్ కులాల సేవ సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు కె. బాబు మోజెస్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి ఎల్. రామ్మోహన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజతో పాటు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసి నాగిరెడ్డి




**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)**ః దోమ మండల పరిధిలోని అనంత రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గండీడ్ అనంత్ రెడ్డి కుమారుడు, దిర్సంపల్లి మాజీ ఎంపిటిసి నవజ్ రెడ్డి అల్లుడు, నరేందర్ రెడ్డి (41) అకాల మరణం చెందారు. మరణించిన విషయం తెలుసుకొన్న దోమ మండల మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి తండ్రి అనంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నవజ్ రెడ్డి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి. సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి కొప్పుల కౌశిక్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్లేషం, దోమ, మల్లెపల్లి మాజీ సర్పంచు,అంజిలయ్య,దోమ మండల బిఆర్‌యస్ అధ్యక్షులు గోపాల్ గౌడ్,మచేందర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,నాయకులు కృష్ణ రెడ్డి,మైను, హనుమంతు, వెంకట్ రాములు ,హైమ్మద్ పటేల్, రఘువేందర్ రెడ్డి,కరెంట్ వెంకటయ్య,బడేంపల్లి భాస్కర్, గండీడ్ చెన్నరెడ్డి, వీరయ్య, లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో ఘణపురం నర్సింలు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులతో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో లింగయ్య, శివయ్య, వెంకటయ్య,శేఖర్, గోపాలకృష్ణ, లక్ష్మయ్య, వెంకట్ రాములు, మల్లేష్, సారంగి, లాలెందర్, శ్రీనివాస్, శ్యాము, వెంకటయ్య,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువసేవ పురస్కారం అందుకున్న ఘనపూర్ రాఘవేందర్ గౌడ్...



**యువసేవ పురస్కారం అందుకుంటున్న ఘనపూర్ రాఘవేందర్ గౌడ్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పరిగి పట్టణ కేంద్రంలో ఎస్.వి గార్డెన్‌లో గురువందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ సమాజంలో తన వంతు పరిగి పరిరక్షణ సమితి స్థాపించి స్థానిక సమస్యలపై విద్యా అభివృద్ధిపై మరియు ఆధ్యాత్మికంగా సమాజంలో ఎంతో కృషి చేస్తున్నాడని వారికి యువసేవ పురస్కారం ఇవ్వడం చాలా సంతోషిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశం, రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్, మహేందర్, బిజెపి నాయకులు పెంటయ్య, బాలకృష్ణా రెడ్డి, రామచందర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.